# పత్రికా ప్రకటన

**తేది:24.08.2023**

ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు, ఆచార్యులు తుమ్మపూడి కోటేశ్వరరావు గారు 24.08.2023న దివంగతులవడం పట్ల వర్శిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆయనకు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ మాట్లాడుతూ... ప్రముఖ సాహితీవేత్త తుమ్మపూడి కోటేశ్వరరావు గారు మనమధ్యన లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన మరణం సాహిత్యలోకానికి తీరని లోటని అన్నారు.

రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ద్రవిడ వర్శిటీలో ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు గారు కొంతకాలం పాటు పనిచేశారని గుర్తు చేశారు. మేరునగధీరుడు, గొప్ప సాహితీవేత్త అయిన ఆయన ఆముక్తమాల్యదను అవపోశన పట్టిన మహావ్యక్తి అని కొనియాడారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు ఆయన్ను మనం స్మరించుకుంటూనే ఉంటామన్నారు.

అనంతరం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్య వి.పళని, ఆచార్య కె.శ్రీదేవి, ఆచార్య అరవింద్ కుమార్‌లు ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు గారితో ఉన్న అనుబంధం గురించి వివరించారు. అనంతరం ఆయన మరణం పట్ల రెండు నిముషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ కార్యక్రమంలో వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**








సంతాపసభ
ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు





# తుమ్మపూడి కోటేశ్వరరావుకు సంతాప సభ కార్యక్రమం



కుప్పం, ఆగస్టు 24, మనం న్యూస్ : ద్రావిడా యూనివర్సిటీలో ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు, ఆచార్యులు తుమ్మపూడి కోటేశ్వరరావు 24.08.2023న దివంగతులవడం పట్ల వర్శిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆయనకు సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వర్శిటీ రెక్టార్ ఆచార్యటి. అనురాధ మాట్లాడుతూ ప్రముఖ సాహితీవేత్త తుమ్మపూడి కోటేశ్వరరావు మనమధ్యన లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన మరణం సాహిత్యలోకానికి తీరని లోటని అన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ... ద్రవిడ వర్శిటీలో ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు కొంతకాలం పాటు పనిచేశారని గుర్తు చేశారు. మేరునగధీరుడు, గొప్ప సాహితీవేత్త అయిన ఆయన ఆముక్త మాల్యదను అవపోశన పట్టిన మహావ్యక్తి అని కొనియాడారు. తెలుగు సాహిత్యం ఉన్నంత వరకు ఆయన్ను మనం స్మరించుకుంటూనే ఉంటామన్నారు. అనంతరం తెలుగు శాఖాధ్యక్షులు ఆచార్యవి. పళని, ఆచార్య కె.శ్రీదేవి, ఆచార్య అరవింద్ కుమార్లు ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు గారితో ఉన్న అనుబంధం గురించి వివరించారు. అనంతరం ఆయన మరణం పట్ల రెండు నిముషాల పాటు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు, పి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

# తుమ్మపూడి మరణం సాహితీ లోకానికి తీరని లోటు



**గుడుపల్లి, స్వర్ణసాగరం, ఆగస్టు 24 :** ఆచార్య తుమ్మపూడి కోటేశ్వరరావు మరణం సాహితీ లోకానికి తీరని లోటు అని ద్రవిడ విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య అనురాధ అన్నారు. బుధవారం నాడు విశ్వవిద్యాలయ ప్రాంగణంలో కోటేశ్వరరావు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రముఖ సాహితీవేత్త, పరిశోధకులు, ఆచార్యులు తుమ్మపూడి కోటేశ్వరరావు భౌతికంగా మన మధ్య లేకపోయినా ఆయన సాహితీ లోకానికి అందించిన సేవల రూపంలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. అంతేకాక ఆయన ద్రవిడ విశ్వవిద్యాలయంలో సైతం సేవలు అందించడం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనో ధైర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ బోధన,బోధనేతరసిబ్బంది,విద్యార్థినీవిద్యార్థులుపాల్గొన్నారు.